క్లుప్తంగా

భూసమస్యలు పరిష్కరించాలి



ధర్పల్లి: భూభారతి సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిష్కరించాలని ఆర్డీవో రాజేంద్రకుమార్ సూచించారు. శుక్రవారం ధర్పల్లి తహసీల్ కార్యాలయంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. భూభారతి రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియను పరిశీలించారు. దరఖాస్తులను క్షేత్రస్థాయిల విచారించి గడువులోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. తహసీల్దార్ శాంత, డిప్యూటీ తహసీల్దార్ ప్రవీణ్, ఆర్ఐ రాజేశ్వర్ తదితరులు ఉన్నారు.

సైన్స్ ప్రయోగ పరికరాలు అందజేత



మోపాల్: మండలంలోని కులాస్‌పూర్ జెడ్పీహెచ్ఎస్‌కు చెందిన భూస అరుణ్ సైన్స్ లాబరేటరీకి సంబంధించి పరికరాలను శుక్రవారం అందజేశారు. హెచ్ఎం వనిత, ఉపాధ్యాయులు అరుణ్‌ను సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కరపత్రాల ఆవిష్కరణ



నిజామాబాద్‌నాగారం: రాష్ట్ర కుమ్మర సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 26న హైదరాబాద్‌లో బోనాల జాతర నిర్వహించనున్నట్లు జిల్లా అధ్యక్షులు పోతుగంటి గంగాధర్ తెలిపారు. శుక్రవారం ఎల్లమ్మగుట్టలోని కార్యాలయంలో జాతరకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. జాతరకు జిల్లా సంఘ సభ్యులు హాజరు కావాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కోశాధికారి భూమన్న, కార్యదర్శి లక్ష్మణ్, రాజేశ్వర్, సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ



డిచ్‌పల్లి: మండలంలోని దూస్‌గాం గ్రామ ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు శ్రీరామ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం స్కూల్ బ్యాగ్స్, బిస్కెట్ ప్యాకెట్లు అందజేశారు. సంస్థ ద్వారా గ్రామీణ ప్రాంత విద్యార్థులకు సేవా కార్యక్రమాలు అందిస్తున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం భూమవతి, టి శ్రీనివాస్, టి రామ్మోహన్, జి రాజశేఖర్, ఏ అమర్, ఏ బాలశేఖర్, నరాల స్వప్న, విద్యార్థులు పాల్గొన్నారు.

బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడిగా అజయ్



నిజామాబాద్‌నాగారం: బీసీ సంక్షేమ సంఘాన్ని బలోపేతం చేయడంలో భాగంగా శుక్రవారం బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడిగా బగ్గలి అజయ్‌ను నియమించినట్లు బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్ తెలిపారు. అనంతరం నియామకపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు బుస్స ఆంజనేయులు, ఆకుల ప్రసాద్, దర్శనం దేవేందర్, కొయ్యాడ శంకర్, శ్రీలత, విజయ్, గంగాధర్, సాయిబసవ, చంద్రకాంత్, మురళి, విజయ, సాయిలు, సదానంద్ తదితరులు పాల్గొన్నారు

సన్మానం



నిజామాబాద్‌నాగారం: నగరంలోని కేర్ డిగ్రీ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో బీసీ యువజన జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన అజయ్‌ని మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు సక్కి విజయ్ కుమార్ శాలువ, పూలమాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రూరల్ మండల అధ్యక్షులు బేగరి శోభన్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

బీటీ రోడ్డు పనులు పూర్తయ్యేదెన్నడో..?

- మూడేళ్ల క్రితం ప్రారంభమైన పనులు
- సింగిల్ రోడ్డుపైనే రాకపోకలు
- ఇబ్బంది పడుతున్న వాహనదారులు



ఖానాపూర్ ఎక్స్‌రోడ్డు నుంచి అర్సపల్లి వరకు అసంపూర్తిగా ఉన్న బైపాస్ రోడ్డు

నిజామాబాద్ రూరల్: మాధవనగర్ ఆర్‌వోబీ నుంచి అర్సపల్లి వరకు చేపట్టిన బీటీ రోడ్డు పనులు అసంపూర్తిగా మిగిలాయి. ఆర్‌వోబీ నుంచి కంఠేశ్వర్ మీదుగా ఖానాపూర్ ఎక్స్‌రోడ్డు వరకు చేపట్టిన డబుల్ బీటీ రోడ్డు పనులు పూర్తయ్యాయి. కానీ ఖానాపూర్ ఎక్స్ రోడ్డు నుంచి అర్సపల్లి వరకు పూర్తి కాలేదు. దీంతో ఒకే వైపు బీటీ రోడ్డు ఉండటంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఖానాపూర్ ఎక్స్ రోడ్డు నుంచి వన్ వే ఉండటంతో భారీ వాహనాలు, ద్విచక్ర వాహనదారులు, ఈ రోడ్డు గుండా కొత్తగా వచ్చే వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

తాజాగా ఖానాపూర్ ఎక్స్ రోడ్డు నుంచి అర్సపల్లి వరకు రోడ్డు పనులు పూర్తి చేసేందుకు నిధులు మంజూరయ్యాయి. జిల్లాలో బోధన్, వర్ని రోడ్డు, ఖానాపూర్ ఎక్స్‌రోడ్డు ఈ మూడు పనులకు ప్రభుత్వం రూ.18.5 కోట్ల నిధులను మంజూరు చేసింది. బోధన్, వర్ని రోడ్ల పునరుద్ధరణతో ఖానాపూర్ ఎక్స్‌రోడ్డు నుంచి ఫోర్‌లైన్ రోడ్డు పనులు త్వరలో ప్రారంభిస్తామని అధికారులు పేర్కొంటున్నారు. అధికారులు స్పందించి రోడ్డు నిర్మాణ పనులు త్వరగా చేపట్టి సమస్యను పరిష్కరించాలని వాహనదారులు కోరుతున్నారు.

ఇబ్బందిగా ఉంది

వ్యాపారం నిమిత్తం అర్సపల్లి నుంచి బోధన్‌కు నిత్యం ఈ రోడ్డు గుండానే వెళ్తుంటాను. రాత్రి తిరుగు ప్రయాణంలో రోడ్డుపై ప్రయాణించాలంటే ఇబ్బందిగా ఉంది. అధికారులు చొరవ తీసుకుని రోడ్డు పనులను పూర్తి చేయాలి.

– ఎస్ వెంకటేశ్, అర్సపల్లి

త్వరలో పనులు ప్రారంభిస్తాం

ఖానాపూర్ ఎక్స్ రోడ్డు నుంచి అర్సపల్లి వరకు నాలుగు లైన్ల రోడ్డు పనులను త్వరలో ప్రారంభిస్తాం. బోధన్, వర్ని రోడ్ల పునరుద్ధరణ కారణంగా ఈ రోడ్డు పెండింగ్‌లో ఉంది. త్వరలో పనులు చేపట్టి వాహనదారుల సమస్యలను పరిష్కరిస్తాం.

– సాయికుమార్, ఏఈ, ఆర్అండ్‌బీ

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం





మోపాల్‌లో యోగాసనాలు చేస్తున్న చిన్నారులు

మోపాల్: నిత్యం యోగా చేయడం వల్ల సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటామని బీజేపీ నాయకుడు నవీన్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని మోపాల్ జెడ్పీహెచ్ఎస్‌లో చిన్నారులు, గ్రామస్తులు శుక్రవారం యోగా దినోత్సవం నిర్వహించారు. నవీన్‌రెడ్డి మాట్లాడుతూ.. యోగాతో అనేక ప్రయోజనాలు ఉన్నాయని, నిత్యం యోగా చేయడం వల్ల ఏకాగ్రత, ధ్యానం చేస్తే అనేక సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు. ఏకాగ్రతతో పాటు జ్ఞాపకశక్తి పెరుగుతుందని అన్నారు. చిన్నారులు యోగాసనాలు ప్రదర్శించారు. కార్యక్రమంలో చిన్నారులు ఖుషీ, అక్షర, ఆకతి, కన్నయ్య, చిన్ను, పెద్దలు నవీన్ రెడ్డి, ముత్తెన్న, గంగాధర్, గంగమల్లు, సంజీవ్ రెడ్డి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కాసర్ల నరేష్ రావుకు నేషనల్ బెస్ట్ టీచర్ అవార్డు



కాసర్ల నరేశ్ రావు

మోపాల్: మండలంలోని సిర్‌పూర్ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడిగా సేవలు అందిస్తున్న డాక్టర్ కాసర్ల నరేశ్‌రావుకు వరల్డ్ చారిటీ వెల్ఫేర్ ఫౌండేషన్ నేషనల్ బెస్ట్ టీచర్ అవార్డును ప్రకటించింది. ఇందుకు సంబంధించి ఆహ్వానపత్రాన్ని శుక్రవారం ఆ సంస్థ ప్రతినిధులు డాక్టర్ కాసర్లకు పంపించారు. జూన్ 25న నిర్వహించే ప్రత్యేక కార్యక్రమంలో ఈ అవార్డును నరేశ్‌రావుకు అందించనున్నారు. అవార్డు కింద నగదు బహుమతి, సర్టిఫికెట్, మెమోంటోను అందించి సత్కరించనున్నారు. తమ పాఠశాల ఉపాధ్యాయుడు జాతీయస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకుంటున్నందుకు సంతోషంగా ఉందని సిర్‌పూర్ ఉన్నత పాఠశాల హెచ్ఎం వి సత్యనారాయణ కాసర్లను అభినందించారు. టీటీయూ జిల్లా అధ్యక్షుడు లాటికర్ రాము, ఉపాధ్యాయులు శ్యామల, మోహన్ వందన, గాయత్రి, అక్బర్ భాషా,డాక్టర్ హజారే శ్రీనివాస్,లలిత ఉన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



సమావేశంలో మాట్లాడుతున్న తుకారాం రాథోడ్

డిచ్‌పల్లి: వానాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులపై వైద్య, ఆరోగ్య సిబ్బంది, జీపీ కార్యదర్శులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా మలేరియా నియంత్రణాధికారి తుకారాం రాథోడ్ సూచించారు. శుక్రవారం డిచ్‌పల్లి మండల పరిషత్ కార్యాలయంలో జీపీ కార్యదర్శులు, ఐకేపీ, ఆరోగ్య సిబ్బందితో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో మాట్లాడారు. నీటి నిల్వ ఉండే ప్రాంతాలను తొలగించాలని, దోమ నిల్వగల ప్రాంతాలైన చెత్తాచెదారాన్ని వెంటవెంటనే తొలగించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో మండల ప్రత్యేకాధికారి పి.యోహాన్, ఎంపీడీవో బుక్క లింగం నాయక్, ఎంపీవో శ్రీనివాస్‌గౌడ్, ఎంఈవో శ్రీనివాస్‌రెడ్డి, వై శంకర్, గోవర్ధన్, రాజేందర్, జీపీ కార్యదర్శులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మెడ పద్మకు డాక్టరేట్



తెయూ(డిచ్‌పల్లి): తెలంగాణ యూనివర్సిటీ మ్యాథమెటిక్స్ విభాగంలో కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్న ఉమ్మెడ పద్మ ప్రతిష్టాత్మక నేషనల్ ఇన్స్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఎన్ఐటీ, మిజోరాం) నుంచి మ్యాథమాటిక్స్‌లో డాక్టరేట్ సాధించారు. ఎన్ఐటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ సురేందర్ పర్యవేక్షణలో 'మిక్స్‌డ్ కన్వెక్షన్ ఆఫ్ విస్కో ఎలాస్టిక్ హైబ్రీడ్ నానో ఫ్లూయిడ్స్ ఇన్ పారలల్ ప్లేట్ ఛానల్స్–ఎంట్రోపి జనరేషన్ అనాలిసిస్' అనే అంశంపై పరిశోధన పూర్తి చేసి సిద్ధాంత గ్రంథం సమర్పించారు. తెయూలో 2014 నుంచి అసిస్టెంట్ ప్రొఫెసర్(కాంట్రాక్ట్)గా పని చేస్తున్నారు. డాక్టరేట్ సాధించిన పద్మను వీసీ యాదగిరిరావు, రిజిస్ట్రార్ యాదగిరి, సైన్స్ డీన్ ప్రొఫెసర్ సంపత్ కుమార్, మ్యాథ్స్ హెచ్‌వోడీ నీలిమ, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు అభినందించారు.

మంత్రిని కలిసిన ఆర్ఎంపీ, పీఎంపీలు



నిజామాబాద్‌నాగారం: రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహను శుక్రవారం రాష్ట్ర ఆర్ఎంపీ, పీఎంపీ అసోసియేషన్ ప్రతినిధులు ప్రొఫెసర్ కోదండరాం ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో కలిశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆర్ఎంపీ, పీఎంపీలు ఎదుర్కొంటున్న సమస్యలపై వినతిపత్రాన్ని సమర్పించారు. కార్యక్రమంలో రమేశ్, రాజేందర్ రెడ్డి, బాల బ్రహ్మచారి, జి బాలరాజు, పుల్గం మోహన్, చంద్రం పాల్గొన్నారు.

స్కూల్ బస్సుల తనిఖీ



ఖలీల్‌వాడి: నగరంలోని ఆర్యనగర్ చౌరస్తాలో ప్రైవేట్ స్కూల్ బస్సులను మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు రాహుల్, కిరణ్ ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టారు. నిబంధనలు పాటించని బస్సులపై చర్యలు తీసుకుంటామన్నారు. స్కూల్ బస్సులను తనిఖీ చేసే సమయంలో ఫిట్‌నెస్, ట్యాక్స్ లేని మూడు గూడ్స్ వాహనాలను పట్టుకొని సీజ్ చేశారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి



నిజామాబాద్ రూరల్: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సిరివెన్నెల గ్రీన్ సొసైటీ వ్యవస్థాపకుడు రావుట్ల జనార్దన్ అన్నారు. తన జన్మదినాన్ని పురస్కరించుకొని జనార్దన్ మల్లారం అడవిలో 50 మొక్కలను అటవీశాఖ అధికారులతో కలిసి మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ సంజయ్ గౌడ్, సెక్షన్ ఆఫీసర్లు గంగారెడ్డి, కుతుబుద్దీన్, ఫారెస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

సమాచారం..

నేడు మెప్మా ఆధ్వర్యంలో ఫుడ్ ఫెస్టివల్

నిజామాబాద్ సిటీ: మున్సిపల్ కార్పొరేషన్‌లో వంద రోజుల ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. అందులో భాగంగా బల్దియాలోని మెప్మా ఆధ్వర్యంలో ఫుడ్ ఫెస్టివల్ ఏర్పాటు చేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ దిలీప్ కుమార్ తెలిపారు. శనివారం జిల్లాకేంద్రంలోని రాజీవ్‌గాంధీ ఆడిటోరియంలో ఉదయం 10 నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఈ స్టాల్స్ నిర్వహిస్తారు. డ్వాక్రా సంఘాల సభ్యులు, వీధి విక్రయదారులు, చిరువ్యాపారులు ఈ ఫెస్టివల్‌లో పాల్గొంటారని, మెప్మా సభ్యులు, సిబ్బంది, ఆర్పీలు, స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొంటారని మున్సిపల్ టౌన్ ప్రాజెక్టు అధికారి చిదుర రమేశ్ తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

సుభాష్‌నగర్: నగరంలో పలు సబ్‌స్టేషన్ల నిర్వహణ సందర్భంగా ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏడీఏలు చంద్రశేఖర్, ప్రసాద్ రెడ్డి శుక్రవారం తెలిపారు. ముబారక్‌నగర్, దుబ్బ, పవర్‌హౌస్, అర్సపల్లి, మిర్చి కాంపౌండ్, రాష్ట్రపతి రోడ్, తిలక్ గార్డెన్, పలు సబ్ స్టేషన్లలో విద్యుత్ సరఫరా ఉండదని అన్నారు.

నేడు నర్సయ్య సంతాప సభ

నిజామాబాద్ సిటీ: అఖిల భారత రైతుకూలీ సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు నాయక్‌వాడి నర్సయ్య సంతాప సభను శనివారం కోటగల్లిలోని ఎన్ఆర్ భవన్‌లో నిర్వహించనున్నట్లు జిల్లా అధ్యక్షుడు వేల్పుర్ భూమయ్య శుక్రవారం తెలిపారు. సభను ప్రజలు, రైతులు విజయవంతం చేయాలని కోరారు.

సంక్షిప్తం

టీయూసీఐ మహాసభలను విజయవంతం చేయాలి

నిజామాబాద్ సిటీ: ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా రాష్ట్ర తొలి మహాసభలను విజయవంతంచేయాలని జిల్లా కార్యదర్శి ముస్కె సుధాకర్ కోరారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. మొదటి రోజు శనివారం ఉదయం రాజీవ్‌గాంధీ ఆడిటోరియం నుంచి భారీ ర్యాలీ అనంతరం పాత కలెక్టరేట్ గ్రౌండ్‌లో భారీ బహిరంగ సభను నిర్వహిస్తామన్నారు. సమావేశంలో ఎం వెంకన్న, పి సాయన్న, డి గంగాధర్, సాయిబాబా పాల్గొన్నారు.

టీయూసీఐ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

సిరికొండ: మండల కేంద్రంలో నిర్వహించిన ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా జిల్లా మహాసభలో జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు నూతన జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ రమేశ్ తెలిపారు. జిల్లా అధ్యక్షుడిగా ఎం ముత్తెన్న, ఉపాధ్యక్షులుగా కె రాజేశ్వర్, ఎ ప్రకాశ్, ప్రధాన కార్యదర్శిగా ఆర్ రమేశ్, సహాయ కార్యదర్శులుగా సత్తెమ్మ, అనీస్, కోశాధికారిగా జి అరవింద్ ఎన్నికయ్యారు.

యాంటీ డ్రగ్స్‌పై ప్రతిజ్ఞ



నిజామాబాద్‌అర్బన్: నగరంలోని శంకర్ భవన్ పాఠశాలలో ఉపాధ్యాయులు శుక్రవారం యాంటీ డ్రగ్స్‌పై ప్రతిజ్ఞ చేశారు. విద్యార్థులు మాదక ద్రవ్యాల అక్రమ రవాణా దుర్వినియోగంపై జరుగుతున్న పోరాటంలో తాము కూడా భాగస్వాములై క్రియాశీల పాత్ర పోషిస్తామని ఉపాధ్యాయులు ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో హెచ్ఎం రామ్‌చందర్ గైక్వాడ్, ఉపాధ్యాయులు దయానంద్, లక్ష్మీ ప్రసన్న, సవిత, మమత, సౌందర్య, సంతోష్, నందిని, ముకుంద్, విద్యార్థులు పాల్గొన్నారు.

గిరిరాజ్ కళాశాలలో నూతన కోర్సులు

నిజామాబాద్ అర్బన్: గిరిరాజ్ డిగ్రీ కళాశాలలో నూతన కోర్సులు అందుబాటులో ఉన్నాయని ప్రిన్సిపాల్ రామ్మోహన్ రెడ్డి శుక్రవారం తెలిపారు. హెల్త్ కేర్ మేనేజ్‌మెంట్ డిజిటల్ ఎలక్ట్రానిక్స్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కోర్సులు అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఆసక్తిగల విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

నిర్మాణ పనులను త్వరగా ప్రారంభించాలి

సిరికొండ: ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను త్వరగా ప్రారంభించాలని ఎంపీడీవో కేఆర్ మనోహర్‌రెడ్డి లబ్ధిదారులను ఆదేశించారు. మండలంలోని హుస్సేన్‌నగర్‌లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను ఎంపీడీవో శుక్రవారం పరిశీలించారు. అనంతరం జీపీలో లబ్ధిదారులతో సమావేశం నిర్వహించారు. నిర్మాణ పనులను ప్రారంభించకపోతే రద్దయ్యే అవకాశం ఉంటుందని ఎంపీడీవో వారికి సూచించారు.

విద్యుత్ షాక్‌తో గేదె మృతి

జక్రాన్‌పల్లి: మండలంలోని పడకల్ గ్రామానికి చెందిన రైతు ఎర్ర భూషణ్‌కు చెందిన గేదె ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌తో మృతి చెందింది. గ్రామ శివారులో మేతకు వెళ్లిన గేదె విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు తగిలి అక్కడికక్కడే మృతి చెందింది. ఘటన స్థలాన్ని విద్యుత్ శాఖ అధికారులు, పోలీసులు సందర్శించారు. ఇటీవల పడకల్‌లో భాస్కర్‌కు చెందిన గేదె సైతం విద్యుత్ ప్రమాదం వల్ల మృతి చెందింది. విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం వల్లే ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని గ్రామస్తులు ఆరోపించారు. ప్రమాదంలో మృతి చెందిన గేదెలకు పరిహారం చెల్లించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

న్యాయవాదుల సొసైటీ అభివృద్ధికి కృషి చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న జడ్జి జీవీఎన్ భరతలక్ష్మి

నిజామాబాద్ లీగల్: జిల్లా న్యాయవాదుల సహకార సొసైటీ అభివృద్ధికి న్యాయవాదులు కృషి చేయాలని జిల్లా జడ్జి జీవీఎన్ భరతలక్ష్మి అన్నారు. కోర్టు భవనంలో శుక్రవారం నిర్వహించిన సహకార సొసైటీ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి జడ్జి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నూతనంగా ఎన్నికైన సొసైటి సభ్యులు సహకార సొసైటీ ద్వారా మరింత మంది న్యాయవాదులకు లబ్ధి చేకూరేలా కృషిచేయాలని కోరారు. సొసైటీ అధ్యక్షుడిగా కొండడొల్ల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా రవీందర్, ప్రధాన కార్యదర్శిగా వెంకటరమణాగౌడ్, సంయుక్త కార్యదర్శిగా విప్లవ్ కిరణ్, కోశాధికారిగా శ్రీనివాస్ గౌడ్ బాధ్యతలు చేపట్టారు. కార్యక్రమంలో తెలంగాణ బార్ కౌన్సిల్ సభ్యుడు మంథని రాజేందర్ రెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు మామిళ్ల సాయిరెడ్డి, మాణిక్ రాజ్ బార్ అసోసియేషన్ సభ్యులు, సీనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

ఇంటిపై కూలిన వేపచెట్టు తొలగింపు

సాక్షి ఎఫెక్ట్..



వేపచెట్టును తొలగిస్తున్న బల్దియా సిబ్బంది

నిజామాబాద్ సిటీ: జిల్లా కేంద్రంలోని పులాంగ్ సమీపంలోని రైతుబజార్‌లో ఉన్న వేపచెట్టు విరిగి పక్కనే ఉన్న ఇంటిపై పడింది. వారం రోజులైనా తొలగించలేదు. ఇంటి యజమాని మున్సిపల్ సిబ్బందికి ఎన్నిసార్లు ఫిర్యాదుచేసినా పట్టించుకోకపోవడంతో 'సాక్షి' దృష్టికి తీసుకొచ్చారు. దీంతో 'ఇంటిపై కూలిన వేపచెట్టు' పేరుతో శుక్రవారం కథనం ప్రచురితం కావడంతో మున్సిపల్ కమిషనర్ దిలీప్‌కుమార్ స్పందించారు. సంబంధిత శానిటరీ ఇన్‌స్పెక్టర్ సునీల్‌ను సమస్యను పరిష్కరించాలని ఆదేశించడంతో బల్దియా అధికారులు విరిగిన చెట్టును తొలగించారు. సమస్యకు వెంటనే పరిష్కరించేలా కృషి చేసిన సాక్షి దినపత్రికకకు ఇంటి యజమాని న్యాలం శ్రీహరి కృతజ్ఞతలు తెలిపారు.

ఆన్‌లైన్ నమోదు త్వరగా పూర్తి చేయాలి



రికార్డులు పరిశీలిస్తున్న ఆర్డీవో రాజేంద్రకుమార్

సిరికొండ: భూభారతిలో వచ్చిన దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేయడం త్వరగా పూర్తి చేయాలని ఆర్డీవో రాజేంద్రకుమార్ ఆదేశించారు. మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయంలో భూభారతి దరఖాస్తులపై సిబ్బందితో సమీక్ష సమావేశం శుక్రవారం నిర్వహించారు. మండలంలో గురువారం 1919 దరఖాస్తులు వచ్చినట్లు ఆర్డీవో తెలిపారు. ఆగస్టు 14 వరకు దరఖాస్తులపై విచారణ చేపట్టి రైతుల భూ సమస్యలను పరిష్కరిస్తామన్నారు. తహసీల్దార్ రవీందర్‌రావు, డీటీ ప్రవీణ్, ఎమ్మార్ఐ గంగరాజం, ఏఆర్ఐ నాగన్న సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ జెండా ఆవిష్కరణ



జెండా ఎగురవేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

నిజామాబాద్ అర్బన్: భారత విద్యార్థి ఫెడరేషన్ జాతీయ కమిటీ పిలుపులో భాగంగా నగరంలోని ఐటీఐ మహిళా కళాశాలలో జిల్లా కమిటీ సభ్యుడు రోహిత్ జెండావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్ఎఫ్ఐ 1970లో పురుడు పోసుకుని 55 ఏళ్ల కాలంలో విద్యారంగ సమస్యల పై పోరాటాలు, నూతన జాతీయ విద్యా విధానానికి వ్యతిరేకంగా పోరాటాలు చేసిందన్నారు. జూన్ 27నుంచి30 వరకు కేరళలో నిర్వహించే 18వ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఐటీఐ యూనిట్ కమిటీ సభ్యులు సాయికృష్ణ, రేవంత్, కీర్తి రాజ్, మహేశ్వరి, శ్రీజ, బాబు రఘు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

శిక్షణ కార్యక్రమం ప్రారంభం



నిజామాబాద్‌రూరల్: నగరంలోని విశ్వహిందూ పరిషత్ ఇందూర్ శాఖ భజరంగ్‌దళ్ రెండు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం నగరంలోని విక్టర్ స్కూల్‌లో నిర్వహించారు. ఈ నెల 28, 29వ తేదీల్లో నిర్వహించే యోజన బైటక్ కార్యక్రమాల గూర్చి సభ్యులకు, భజరంగ్‌దళ్ కార్యకర్తలకు వివరించారు. కార్యక్రమంలో విభాగ్ ప్రముఖ్ తమ్మల కృష్ణ, ఇందూర్ జిల్లా కార్యదర్శి గాజుల దయానంద్, రెబ్బ ఆనంద్, దాత్రిక రమేశ్, రాజేశ్, శేఖర్, సభ్యులు పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	98,500	వెండి(కిలో)	1,11,000
22 క్యారెట్స్	90,927		

– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్స్‌డ్	160
		లైవ్	120
స్కిన్‌లెస్	200	మటన్	800

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	16	30	క్యాప్సికం	50	90
బెండకాయ	30	50	గాజరుగడ్డ	30	60
బీరకాయ	50	70	పచ్చిమిర్చి	50	80
దొండకాయ	20	40	దోసకాయ	20	40
జిర్నుసుకాయ	100	150	ఆలుగడ్డ	30	50
కాకరకాయ	30	50	గోబిగడ్డ	10	20
వంకాయ	30	60	గోబిపువ్వు	40	60
పాలకూర	80	120	బీట్‌రూట్	30	60
మెంతికూర	60	100	కరివేపాకు	40	60
కొత్తిమీర	30	50	చామగడ్డ	30	50
పుదీనా	60	90	చిక్కుడుకాయ	50	70

–సుభాష్‌నగర్

సినిమాలు

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)
స్క్రీన్-1 కుబేర(తెలుగు)-1.30, 7.30
స్క్రీన్-2 కుబేర(తెలుగు)-10.45,
8 వసంతాలు(తెలుగు)-4.30, 10.40
స్క్రీన్-3 కుబేర(తెలుగు)-4.20, 10.40
పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)
స్క్రీన్-1 ఎలియో(3డీ తెలుగు)-10.15
ఎలియో(3డీ ఇంగ్లీష్)-4.20
కుబేర(తెలుగు)-12.40, 6.45, 10.25
స్క్రీన్-2 హౌ టు ట్రైన్ యువర్ డ్రాగన్
(3డీ తెలుగు)-10.05 గు)-10.05
8 వసంతాలు(తెలుగు)-12.50
కుబేర(తెలుగు)-3.45
సితారే జమీన్ పర్(హిందీ)-7.25, 10.50
స్క్రీన్-3 కుబేర(తెలుగు)-10.00
సితారే జమీన్ పర్(హిందీ)-1.40
బాలేరినా(తెలుగు)-5.05
28 ఇయర్స్ లెటర్(ఇంగ్లీష్)-7.50
సితారే జమీన్ పర్(తెలుగు)-10.30
స్క్రీన్-4 సితారే జమీన్ పర్ -10.05, 4.10
28 ఇయర్స్ లెటర్(ఇంగ్లీష్)-1.30
8 వసంతాలు(తెలుగు)-7.35, 10.30
విజయ్ కుబేర దేవి సితారే జమీన్ పర్
నటరాజ్ సితారే జమీన్ పర్ (హిందీ)
లలితామహల్ 8 వసంతాలు